# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 73 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 12-6-2025 | వెల : .రూ. 5.00




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# దేశంలో 7 వేలకు పైగా కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం



**న్యూఢిల్లీ, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే -మిగతా 2 లో



## అక్రమ మైనింగ్ కేసులో
# గాలికి ఊరట

- నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు
- గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,**
ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన -మిగతా 2 లో



## ముగ్గురు కొత్త మంత్రులకు
# శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...
- శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలు కేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. -మిగతా 2 లో

## కాళేశ్వరంపై అసలు విషయాలు
# బయటపెడుతా

### తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్ ను రానివ్వను



- తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, -మిగతా 2 లో



## కేబినేట్ నిర్ణయం మేరకే
# కాళేశ్వరం నిర్మాణం

### 50 నిముషాల పాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థలం మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్ లో విచారణ

కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్




**హైదరాబాద్ జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ -మిగతా 2 లో



# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

**ములుగు**
గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే -మిగతా 2 లో




## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష
# హాల్‌టికెట్లు విడుదల

- జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు
- పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు

**హైదరాబాద్**
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల -మిగతా 2 లో

# గాయని మంగ్లీపై కేసు నమోదు



- మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి
- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

**రంగారెడ్డి జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు -మిగతా 2 లో



# కేసీఆర్ జీవితం ఒక చరిత్ర

### తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు

- ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా.. సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కేసీఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి -మిగతా 2 లో

## దేశంలో 7 వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

### ముగ్గురు కొత్త మంత్రులకు

## శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

### తెలంగాణ టెట్ అర్హత పరీక్ష

## హాల్‌టికెట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నార్ను.

## గాయని మంగ్లీపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా

(మొదటి పేజీ తరువాయి)

శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు

## కేసీఆర్ జీవితం ఒక చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది.

## 2025 జూన్ 12, గురువారం -తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
తృతీయ: జూన్ 11, మధ్యాహ్నం 11:07 నుండి జూన్ 12, మధ్యాహ్నం 11:03 వరకు
చతుర్థి: జూన్ 12, మధ్యాహ్నం 11:03 నుండి జూన్ 13, మధ్యాహ్నం 10:59 వరకు
నక్షత్రం
పూర్వఆషాఢ: జూన్ 11, రాత్రి 8:31 నుండి జూన్ 12, రాత్రి 10:55 వరకు
ఉత్తరాషాఢ: జూన్ 12, రాత్రి 10:55 నుండి జూన్ 14, ఉదయం 1:55 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:47
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: మధ్యాహ్నం 3:11
చంద్రాస్తమయం: రాత్రి సుమారు 12:05 (12 జూన్)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 AM - 4:56 AM
అభిజిత్ ముహూర్తం: 11:50 AM - 12:42 PM
అమృతకాలం: రాత్రి 8:10PM - 9:58PM
అశుభ సమయాలు
రాహుకాలం: 1:52 PM - 3:29 PM
యమగండం: 8:59 AM - 10:37 AM
దుర్ముహూర్తం: 12:14PM - 1:06 PM & 3:00PM - 3:52PM
వర్జ్యం: 8:10 PM- 9:58PM

# భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక.




**కల్వకుర్తి, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణం గల బీజేపీ పార్టీ కార్యాలయం లో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశారు భారతీయ జనతా పార్టీ సంస్థ గత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎంపిక చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎరుకలి అభిలాష్ గౌడ్, బోడ పావని, మొగిలి పార్వతి, కొల్లూరి శ్రీధర్, జనరల్ సెక్రెటరీలుగా నాప శివ, పెద్దారి పర్వతాలు, సెక్రెటరీలుగా నారెడ్ల శ్వేతా రెడ్డి, నీరు కంటి మంజుల గౌడ్, వసంత కిరణ్ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్. కోశాధికారిగా ఎంకీయార్ లక్ష్మీ నరసింహ, కార్యవర్గ సభ్యులుగా 34 మంది ఎన్నికైనట్లు కల్వకుర్తి మున్సిపాలిటీ బిజెపి సంస్థ గత ఎన్నికల అధికారి సూర్య కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గ ప్రసాద్, నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరు కంటి రాఘవేందర్ గౌడ్, నారెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ గుండోజు గంగాధర్, కుడుముల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన పొన్కాల్ వాసులు

**జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్): బైంసా ప్రతినిధి** నూతనంగా మంత్రి మంత్రి పదవి స్వీకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ని పునకల్ గ్రామ వాసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీహరి తో గ్రామానికి చెందిన పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు, వివేక్ మంత్రి పదవి వివరించడం సంతోషకరమని రాబోయే రోజుల్లో మా ప్రాంతం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మనోహర్ తో పాటు పలువురు పాల్గొన్నారు,

# పేదల ఆరోగ్యమే ప్రధానం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ఫరూక్ నగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పేదల ఆరోగ్యమే తమ ప్రభుత్వానికి ప్రధానమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామ నివాసులు బార్ధ శ్రీనివాస్ రెడ్డి పెద్దకొడుకు బార్ద రాజేందర్ రెడ్డి కూతురు ఆరోగ్య నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో వైద్యము నిమిత్తం నాలుగు లక్షల ఎల్ఓసి అందచేసిన షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ ఎంపీటీసీ మామిడి పల్లి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, శేఖర్ గౌడ్ అన్నారం రాములు యాదవ్ పాల్గొన్నారు..

# పోచమ్మ గుడి నూతన నిర్మాణం కోసం శంకుస్థాపన....



**ఆమనగల్లు, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ గుడి నూతన నిర్మాణ పనులకు మాజీ ఎంపిటిసి జంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు భూమి పూజ చేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా అమ్మవారి ఆలయం నిర్మాణ దశలో లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని దృష్టిలో పెట్టుకొని ఆలయ నిర్మాణం కు పూనుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి సబ్ రిజిస్ట్రేషన్ విశ్రాంత ఉద్యోగి కొప్పు జంగయ్య 50 వేల రూపాయలు గ్రామస్తులతో పాటు, సాయిరాం మెడికల్ షాప్ నిర్వాహకుడు రాము రూ. 5 వేలు తో పాటు గ్రామస్తులు గుడి నిర్మాణంలో భాగం కానున్నారు. కార్యక్రమంలో పుల్లయ్య,సిరసనగాండ్ల పెద్ద యాదయ్య,చిన్న యాదయ్య, కొప్పు చంద్రయ్య, యాదయ్య లైన్మెన్, కొప్పు నరసింహ, తాన్నయ్య,దుర్గాపురం పర్వతాలు, ఆయిల్ లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

# విచారణ పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు

-కాళేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది
-కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు?
-బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు
-హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీ ఆర్ఎస్ శ్రేణులు ఆందోళన
-అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు



**షాద్ నగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)** విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని, తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాలేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు. మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్ష కోట్ల స్కామ్ జరిగిందని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని, రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు. లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు. అధినేత కేసిఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన ఆమనగల్లు మున్సిపాలిటీ నాయకులు

## ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణానికి వినతి



**ఆమనగల్లు, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన చంద్రాయన్ పల్లి తండా తండావాసులు, మున్సిపాలిటీ నాయకులు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో భేటీ అయ్యారు. ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన వినతి పత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మనయ్య,నేనావత్ రాగ్యనాయక్,జాతవత్ శ్రీనునాయక్,గోపాల్ నాయక్,ఆమనగల్లు మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ మంగ్లీ రాములు, పత్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచే పాఠశాలల పునః ప్రారంభం

-ఉధృతంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం
-తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ



**ఇబ్రహీంపట్నం, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలలో బడిబాట కార్యక్రమం 2025 జూన్ ఆరో తేదీన ప్రారంభమై ఉధృతంగా కొనసాగుతుంది తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ బుధవారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అనేక గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లతో కలిసి గ్రామంలోని అన్ని వీధులు తిరుగుతూ ప్రతి ఇంటి తలు పుతడుతూ బడీడు పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అదేవిధంగా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను నాణ్యమైన విద్య మరియు సమగ్రమైన అభివృద్ధిని సాధించే విధంగా ఆటలు మరియు పాటలతో స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసించవచ్చని అన్నారు. అదే విధంగా జడ్.పి.హెచ్.ఎస్ దండు మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే అనేక సౌకర్యాలు అయిన ఉచిత పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దోస్తులు, డిజిటల్ తరగతులు మరియు మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలను వినియోగించుకొని ఒత్తిడి లేని విద్యను మా ప్రభుత్వ పాఠశాలలో పొందాలని, బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులను బృందాలుగా విభజించి, గ్రామంలోని బస్తీలో వారిగా బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఈ నెలలోనే కాకుండా గత మే నెలలో వేసవి సెలవులలో కూడా ప్రతి శుక్రవారం గ్రామాల్లోని ప్రతి ఇంటిని తిరిగి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ బడిబాట కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ దండు మైలారం పాఠశాల టీచర్ లు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటేష్, నివేదిత, రామకృష్ణ, లింగమయ్య, వెంకటరమణ, సులోచన, పుణ్యవతి, రామేశ్వరి, అనిత, విజయ లతో పాటు ఏపీపీసి చైర్మన్ శోభ మరియు పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## - ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని చారకొండ,గోకారం,కమాల్ పూర్ గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్,కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.. సారా తయారీ స్థావరాలపై దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానకం,10 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సై నాగరాజు,సిబ్బంది దుద్యా,మహేష్,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల వైపు ప్రజల మొగ్గు

## ఆరుట్ల హైస్కూల్‌లో విద్యార్థుల చేరిక



**ఆరుట్ల, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రైవేట్ పాఠశాలలు వద్దు – ప్రభుత్వ పాఠశాలలే ముద్దులి అంటూ సిద్దగోని రమేష్ గౌడ్,గంట రాజు రెడ్డి,మాడ్గుల రాజు గౌడ్ తదితరులు తమ పిల్లలను ఆరుట్ల ఫ్రీ ప్రైమరి మరియు ఆరుట్ల హైస్కూల్లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరిదర్ గౌడ్,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నూకం రాజు ముదిరాజ్,ఉపాధ్యాయ బృందం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి అనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకొస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,విద్యార్థులకు మెరుగైన వసతులు,ఉపాధ్యాయుల అంకితభావం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులు,ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న నాణ్యత వంటి అంశాలు తల్లిదండ్రుల నిర్ణయాన్ని ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది.

# జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్



**కొండమల్లేపల్లి, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యువత అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.

# ముదిగొండ అంగన్వాడి కేంద్రంలో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమం




**హైదరాబాద్, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ముదిగొండ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లల పోషకాహారం కోసం వారంలో రెండు రోజులు ఎగ్ బిర్యానీ,నాలుగు రోజులు ఆకుకూరలతో పప్పు,ఉడికించిన గుడ్డు అన్నం,ప్రీస్కూల్ పిల్లలకు మురుకులు (స్నాక్స్) అందించనున్నట్లు తెలియజేశారు. ఆటపాటలతో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించి, చిన్నారుల మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చిట్టెమ్మ, విజిత రమణ,తల్లులుపాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రచారం ప్రారంభం








**కల్వకుర్తి, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో, తల్లిదండ్రులతో కలిసి పుర వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. 3 నుండి 5 సంవత్సరాల వయసున్న పిల్లలు కేంద్రాలలో చేరేలాగా తల్లిదండ్రులకు కేంద్రాలలో పిల్లలను చేర్పించే విధంగా అవగాహన కల్పించారు.అమ్మ మాట – అంగన్వాడీ బాట పేరుతో ఆరు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అంగన్వాడీ టీచర్ అలివేలు తెలిపారు.. కార్యక్రమంలో టీచర్ సుజనమ్మ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

–ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.
–హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.
–కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
RANGA REDDY DISTRICT
Present: P. Suseendra Rao, M.Sc., B.Ed.,

Proc. Rc. No. 1311/DEO-RR/2025 Date: 10-06-2025

Sub: School Education – Rangareddy District – Providing fee concession to the children of Working Journalists studying in Private Unaided Schools – Orders for the academic year 2025–26 – Issued – Reg.

Ref: Representation dated 04-06-2025 received from the Telangana State Union of Working Journalists, Rangareddy District.

***

The Telangana State Union of Working Journalists, Rangareddy District, in the reference cited, have submitted a representation requesting continuation of the fee concession for the children of working journalists studying in private unaided schools for the academic year 2025–26.

In view of the above, it is informed that as per existing government guidelines, working journalists are eligible for a concession of up to 50% in school tuition fees for their children. The same is to be extended for the academic year 2025–26 as well.

Accordingly, all the Private Unaided Schools functioning in Rangareddy District are hereby instructed to grant fee concession up to 50% to the children of working journalists who are serving in any part of Rangareddy District, subject to verification of valid accreditation cards issued by the Government of Telangana.

The Mandal Educational Officers are instructed to communicate these orders to all private unaided schools under their jurisdiction and ensure strict implementation of the same.

District Educational Officer
Rangareddy District

To:
All the Private Unaided Schools functioning in Rangareddy District through the Mandal Educational Officers concerned.

Copy to:
- All Mandal Educational Officers in the District.
- Telangana State Union of Working Journalists, Rangareddy District.

**షాద్ నగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి కి,డి ఈ ఓ సుశీందర్ రావు లకు రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు కె భాస్కర్, కార్యదర్శులు దన్నారం రమేష్, సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, రాఘవేందర్ యాదవ్, ఈసీ మెంబర్ ఇలియాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# జులై 9 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 9న సమ్మె చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొంటారని తెలియజేస్తూ ఊరుకొండ కల్వకుర్తి మండలాల కు సంబంధించిన ఎంఈఓ శంకర్ నాయక్ గారికి సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక బిఎంఎస్ తప్ప అన్ని ట్రేడ్ యూనియన్లు సమ్మెకు పిలిపిచ్చాయని గత నెల మే 9న చేపట్టిన సమ్మె దేశంలో నెలకొన్న వివిధ కారణాలవల్ల వాయిదా వేసి జూలై 9న సమ్మె చేయాలని కార్మిక సంఘాలన్నీ పిలిపిచ్చాయని అన్నారు ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు స్కీం వర్కర్లు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వైస్ అసంఘటిత రంగ కార్మికులు పాల్గొంటారని ప్రధానంగా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, అదేవిధంగా వివిధ రంగాల కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గిస్తున్నట్టుగానే మధ్యాహ్న భోజన పథకానికి కూడా తగ్గించారని 20 సంవత్సరాలకు పైబడి ఈ స్కీం లో పనిచేస్తున్న కార్మికులు ఎప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తిస్తుందని ఆశతో పని చేస్తున్నారని కానీ కొన్ని జిల్లాల్లో అక్షయపాత్ర ,ఇస్కాన్ లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పాలని ప్రయత్నిస్తుందని వాటిని కార్మిక వర్గం తిప్పి పడుతుందని అన్నారు. వారానికి మూడు గుడ్లు పెట్టాలని ఒత్తిడి తెస్తున్నారు తప్ప గుడ్డుకు కేటాయించిన డబ్బు లు రెండు గుడ్లకే సరిపోతాయని మూడు గుడ్డు పెట్టాలంటే గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పదివేల జీతం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి బిల్లులు పెండింగ్ లేకుండా నెలనెలా చెల్లించాలని ప్రభుత్వాన్ని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొనబోతున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్మల, లక్ష్మి, అన్నపూర్ణ, యాదమ్మ ,సువర్ణ పర్వీన్, నిరంజన్ బి, గోరబి, సాయమ్మ, కృష్ణవేణి, అలివేల పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ


లింగసానిపల్లి లో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ


తాండ్ర లో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ

**కల్వకుర్తి, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగసానిపల్లి, కుర్మిద్ద, తాండ్ర గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. లింగసానిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాములు, శేఖర్ రెడ్డి, భీమయ్య, సత్యం,


కుర్మిద్ద లో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ

అజయ్, ఉదయ్, శంకర్, బీరయ్య, శ్రీను, నిరంజన్, శివ లింగారెడ్డి,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు. కుర్మిద్ద గ్రామంలో కూడా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెక్కెర పర్వతాలు, పలకల సత్తయ్య, బడక మల్లయ్య, పరమేష్, దాసు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు. తాండ్ర గ్రామంలో సైతం గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు సుశీల ఈశ్వరయ్య,మాజీ ఉపసర్పంచ్ మైబు యాదవ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## మహేశ్వరం డిపోని సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధాపరిమిల

నూతనంగా నియమితులైన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవిలత



**మహేశ్వరం జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు రీజినల్ డిప్యూటీ మేనేజర్ మాధవి లతలను నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి రీజినల్ మేనేజర్ మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కి మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీసుధాతో పాటు టీఎంయూ నాయకులు శంకర్ నాయక్, అక్తార్ పాషా, జితేందర్, కృష్ణ గౌడ్, రమేష్ రూప్ సింగ్, ప్రసాద్, శీను, శ్రీశైలం, ఎంఎస్ రెడ్డి కుమార్, సన్మానించడం జరిగింది

## కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె చప్పుడు

మారబోయిన రవి యాదవ్

**జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్) శేరిలింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులు. రవి యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ మా మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదు అని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతుంది. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ బాపు కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకలు, మహిళా నాయకలు, అభిమానాలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ హక్కుల భద్రతపై రైతులకు అవగాహన కోసమే రెవెన్యూ సదస్సులు

-సింగంపల్లిలో 26 దరఖాస్తుల స్వీకరణ
- రేపు పోలేపల్లిలో సదస్సు



**ఆమనగల్, జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం – 2025లో భాగంగా మంగళవారం సింగంపల్లి రెవెన్యూ గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో రైతుల నుంచి 26 దరఖాస్తులు స్వీకరించారు. కందుకూర్ డివిజనల్ రెవెన్యూ అధికార అధికారి ఎన్. జగదీశ్వర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని, భూభారతి చట్టం ప్రయోజనాలు, రికార్డుల సరళీకరణ, భూ హక్కుల భద్రతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు ప్రేమలత నరసింహ, గుంపెని శ్రీనివాస్, పోషాలు, గ్రామ ప్రముఖులు కొమ్మగోని కృష్ణయ్య, జెల్ల శివ, బాలగోని కృష్ణయ్య, జెల్ల రాజు తదితరులు హాజరయ్యారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రేపు పోలేపల్లి రెవెన్యూ గ్రామానికి సంబంధించి రెవెన్యూ సదస్సు పోలేపల్లి రైతు వేదికలో నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

## మోదీ పాలనకు 11 ఏళ్లు

-ఆమనగల్‌లో బీజేపీ కార్యశాల సమావేశం
-జూన్ 12న మండల కేంద్రంలో నిర్వహణ



**ఆమనగల్, జూన్ 11 (ప్రతినిధి):**
ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలనను పురస్కరించుకుని ఆమనగల్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద గురువారం (జూన్ 12) ఉదయం 10:30 గంటలకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించనున్నట్లు ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరవుతున్నారు అని రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులతోపాటు శక్తికేంద్ర ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్టు విక్రమ్ తెలిపారు.

# జన్మనిచ్చిన ఊరికి ఋణం తీర్చుకునే అవకాశం వచ్చింది

-అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-వీర్లపల్లి గ్రామానికి వరాల జల్లు
-హర్షం వ్యక్తం చేసిన వీర్లపల్లి గ్రామస్తులు

**షాద్ నగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఒకరు ఉన్నత చదువు చదివి ఉతిర్ణుడైతే ఎవరి బిడ్డ అని అంటారు అదే ఒకరు ఆ చదువుకే వన్నె తెచ్చి ప్రయోజకుడు అయి ఉన్నతస్థానం పొందితే ఏ ఊరు బిడ్డ అంటారు. అలా చిన్ననాటి నుండి కష్టపడి చదివి ప్రయోజకుడై వీర్లపల్లి గ్రామానికి సర్పంచ్ గా ప్రస్థానం మొదలుపెట్టి అంచలంచాలుగా ఎదుగుతూ ఈ రోజు ఎమ్మెల్యే అయి ఊరి ముందుకు వచ్చాడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఆలా జన్మనిచ్చిన ఊరికి ఎదో చేయాలనే సంకల్పం తో ఇప్పుడు వీర్లపల్లి గ్రామం లో ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు డీజే లతో గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీర్లపల్లి



గ్రామం లో 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయినా సందర్భంగా అందులో ఈ రోజు 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామం లో జరిగిన బహిరంగ సభ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి ఋణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తప్పకుండ వీర్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. మీరందరు నన్ను ఒక బిడ్డగా, తమ్మునిగా, అన్నగా, ఆదరించి నాపై ప్రేమతో మీలో ఒకడిగా ఆదరించి అప్పుడు సర్పంచ్ గా,ఇప్పుడు ఎమ్మెల్యే గా నాకు గెలిపించి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు. గత పది సంవత్సరాలనుండి వీర్లపల్లి గ్రామం పై బిఆర్ఎస్‌ప్రభుత్వం చిన్నచూపు చూసిందని గ్రామానికి ఒక్క పనిని కూడా చేయలేదని అన్నారు. ఇప్పుడు మన ఊరికి డబల్ లైన్ రోడ్డు మంజూరు అయిందని పనులు త్వరగతిన నడుస్తున్నాయని తెలిపారు. ఇంకా ఎవ్వరు చింతించాల్సిన అవసరం లేదని గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామస్తులు హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వీర్లపల్లి గ్రామ పెద్దలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేడు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లైసెన్స్ పంపిణీ



**కల్వకుర్తి, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఐక్యత ఫౌండేషన్ చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా, ఇప్పటికే లెర్నింగ్ లైసెన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు పత్రాల పంపిణీ నేడు జరగనుంది. కల్వకుర్తిలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ – ప్రధాన కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా లెర్నింగ్ లైసెన్స్‌లను అభ్యర్థులకు అందజేయనున్నారు.

## నేటి నుంచి ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం




**వనపర్తి,జూన్ 11( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
తెలంగాణా సార్వత్రిక విద్యా పీఠం వనపర్తి జిల్లా ఓపెన్ స్కూల్ యందు విద్యా సంవత్సరము 2025–2026 గాను SSC ,ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ పొందగోరు అభ్యర్థులు 12.06.2025 నుంచి 12.08.2025 వరకుదరఖాస్తు చేసుకోవాలని వనపర్తి జిల్లా విద్యాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి జూన్ 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన జెనిగే బాలచంద్రుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాలచంద్రుడి మృతికి గల కారణాలను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చెన్నకు యాదవ సంఘాల సన్మానం



**మహేశ్వరం జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాదర్ గుల్ శ్రీ లింగస్వామి గుట్ట ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి యాదవ సంఘాల నాయకులు మెమోంటోను అందజేశారు. లింగమయ్య గుట్టపై వెలిసిన శ్రీ లింగస్వామి కల్యాణ మహోత్సవానికి సహకారంతో పాటు అధికార యంత్రాంగం సహకరించేలా కేఎల్ఆర్ మాట్లాడి యాదవ సంఘం నిర్వహించిన బోనాలు, కల్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందించారని నాదర్ గుల్ యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా పద్ధతిలోనే టికెట్లు

-బీసీలకు 42శాతం, ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తాం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ - 2 సమావేశం.



**మహేశ్వరం,జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ సాయంత్రం బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం.. సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ... కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ సిద్ధాంతంతో... రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు. అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవం కావటం వారిని కేఎల్ఆర్ అభినందించారు.

# జిల్లా కలెక్టర్ చే బాల కార్మిక వ్యతిరేకపోస్టర్ ఆవిష్కరణ



**వనపర్తి,జూన్ 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్ష్ సురభి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ యాక్సిస్ టు జస్టిస్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఫర్ ఆధ్వర్యంలో జూన్ 12 అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం అని పరిష్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభిచే రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కిరాణా షాపులు ,మెకానిక్ షాపులు, షాపింగ్ మాల్స్, బుడగ జంగాల కాలనీ, చౌరస్తాల యందు వుమన్ ట్రాఫికింగ్ ఎస్ ఐ అంజాద్, కానిస్టేబుల్ సతీష్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలను సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూలర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాల కార్మిక విముక్తి జిల్లాగా ప్రకటించేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు . యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ ఎస్సై అంజాద్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టపరమైన అన్ని చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇల్ల పట్టాల పంపిణి





**కురవి,జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టిత్నకంగా పథకంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లు పట్టా సర్టిఫికెట్ మంజూరు చేయడం జరిగింది . నల్లెల్ల గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్ల పట్టాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి, వీరభద్రం పాల్గొని పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి, మల్లయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ నల్లెల్ల గ్రామ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు . కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎర్ర నవీన్ కుమార్

-తెలంగాణ స్పోర్ట్స్ అథారిటిక్ చైర్మన్ శివసేన రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం



**మహేశ్వరం,జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్ష పదవి. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమిస్తూ.. నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఐఎన్ టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడకుల శివ, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యగరి శ్రీధర్ మహేశ్వర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు, దబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మాణిక్యమగుడా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వద్దే మోని దావీద్, ఎర్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను నమ్మి సోషల్ మీడియా మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి మరియు దేప భాస్కర్ రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలియజేయడం జరిగింది.

# పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.



**మనోహరాబాద్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిల రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు బుధవారం మనోహరాబాద్ మండలం గ్రామ పంచాయతీల ట్రాక్టర్ లు తిప్పము అని అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కృష్ణమూర్తికి గ్రామ పంచాయతీల యొక్క ట్రాక్టర్ల తాళాలు అందజేయటం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.



**మనోహరాబాద్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన అర్హులకు బుధవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గౌతాజీగూడెం గ్రామంలోనీ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి నందిని ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాసుల కృష్ణ, పంచమి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజబోయిన చంద్రం, బోడు ఉమేష్, మాసుల వెంకటేష్, పర్సబోయిన సత్యనారాయణ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.


## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొత్త జైపాల్ రెడ్డి మిత్రమండలి



**ధర్మపురి, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి స్వీకరించడంతో కొత్త జైపాల్ రెడ్డి మిత్రమండలి సభ్యులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైత్రి ఛానల్ డైరెక్టర్ బొల్లినేని సుజాన్ రావు,దువ్వంతు లక్ష్మారెడ్డి,రిటైర్డ్ ఎమ్మార్వో దువ్వతుల బుచ్చిరెడ్డి,నేరెళ్ల వెంకటీ గౌడ్,బొమ్మగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా కాశీలో అన్నసంతర్పణ





**మహబూబ్ నగర్,జూన్ 11( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఏరువాక పౌర్ణమి సందర్భంగా కాశీలో సేవాభూషణ్ అవార్డు గ్రహీత పాలమూరుకు చెందిన డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము ఇక్కడ 9 రోజుల నిద్రచేయడం జరుగుతున్నది, భోళాశంకర వాసవి నిత్యాన్నదాన సత్రములో దిగడం జరిగినది. ఇక ఈరోజు ఎంతో పవిత్రమైన ఏరువాక పౌర్ణమిరోజు సందర్భంగా, ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేసి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత,అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రతి పౌర్ణమి మరియు అమావాస్య రోజు ఇక్కడ దాదాపుగా 400 మంది యాత్రికులకు ఉచిత భోజనాలు పెడుతున్నట్లు మేనేజర్ బాలు తెలపడం జరిగింది. ఈరోజు కుటుంబసభ్యులతో ఇక్కడ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.రాజేంద్రప్రసాద్ తో పాటు, బాలు, వరలక్ష్మి,పట్నం మనోజ్ కుమార్, రామలక్ష్మి మరియు భక్తులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

డి ఎస్ పి వినతి పత్రం ఇచ్చిన వెంకటేష్



**వనపర్తి,జూన్ 11( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డీఎస్పీ ఉమామహేశ్వరరావుకు వనపర్తి లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించిన ఆదర్శ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ వనపర్తి లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాన చౌరస్తాలలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, బుధవారం ఆయన ఎస్పీ కార్యాలయంలో డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని పలు చౌరస్తాలలో సిగ్నల్స్ లేక ప్రమాదాల జరుగుతున్నాయని వెంటనే కొత్త బస్టాండ్, గాంధీ చౌక్ ,అంబేద్కర్ చౌక్ ,వివేకానంద చౌరస్తా, ఆర్డీవో ఆఫీస్ ,పాలిటెక్నిక్ ముందర, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని రాజీవ్ చౌక్ లో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ను రిపేర్ చేయించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. స్పందించిన డిఎస్పి ఉమామహేశ్వరరావు ఎస్పీ తో మాట్లాడి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ వెంకటేష్ తెలిపారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో బస్ భవన్ ముందు ధర్నా



**హైదరాబాద్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచొద్దని డిమాండ్ చేస్తూ బస్ భవన్ ముందు ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగర కార్యదర్శి పృథ్వీతేజ మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్ లు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు అని విద్యార్థులకు సరిపడ బస్ లు నడపడం లేదు. అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారు. ఎబివిపి గతంలో అనేకసార్లు విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే దారుల్లో బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.



**తూప్రాన్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన అర్హులకు బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, బాణాపురం రాజు, తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిండ్ల కృష్ణ, బజారు విశ్వరాజ్, నాగరాజు గౌడ్, కుమ్మరి రఘుపతి, ఎండి ఉమర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో రేపు మంచినీటి సరఫరాకు అంతరాయం

**కరీంనగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని ఆర్ బి రోడ్డులో ఎంఎం డయా పైప్‌లైన్ లీకేజీ కారణంగా హై లెవెల్ జోన్ పరిధిలో అంబేద్కర్ నగర్ రిజర్వాయర్ నుంచి బండ పోచన్న షాప్ వరకు గాంధీ రోడ్ దాకా మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ ప్రభావం నగరంలోని 2, 3, 4, 5, 24, 25, 26, 27, 28, 42, 44 డివిజన్లలో కనిపించనుంది. రేపు ఈ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా నిలిపివేయబడుతుందని అధికారులు ప్రకటించారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు. అధికారుల సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు


# ధర్మపురి అయ్యప్ప స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు



**ధర్మపురి, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ధర్మపురి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. స్వామివారి ఆరాధనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాలువాతో సన్మానం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల సందర్శనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మన జీవితానికి శాంతి, స్థిరత్వాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో దైవ ఆశీస్సులు ఎంతో కీలకమని తెలిపారు.

# కొత్తగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా





**-మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**శంకరపట్నం, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొండపై కొలువైన శ్రీ మత్స్య గిరీంద్రస్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని మత్స్య గిరీంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ శ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేశానని, ఇక ముందు కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కొత్తగట్టు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం కల కొత్తగట్టు ఆలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై కొత్త పాలకవర్గం దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఇంతకు ముందు ఆయన గోపుర నిర్మాణాల పనులకు భూమి పూజ చేశారు. సమావేశానికి ముందు ఆలయ కార్యనిర్వాహణా ధికారి అధికారి కె.సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ గా కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలుగా తాడిచర్ల తిరుపతి, ఎడ్ల తిరుపతి, రామగిరి తిరుమల, కె.రత్నం, కె. లక్ష్మణరావు, ఎం.రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం, ప్రశాంత్ తో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 79 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.29.49 లక్షలు మంజూరు కాగా, ఈ చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం,ప్రశాంత్ తో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి.

**-ఆర్‌ఓబి నిర్మాణ పనుల సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి....**



**కమలాపూర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) నిర్మాణ పనులను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు పూర్తి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రోజున కమలాపూర్ మండల బిజెపి శ్రేణులతో కలిసి ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనులను పరిశీలించారు. రైల్వే అధికారులు, ఆర్‌ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై వాకబు చేశారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనుల జాప్యం వల్ల ప్రజలంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సుమారు 70కోట్ల నిధులు ఆర్‌ఓబి నిర్మాణ కోసం కేటాయించిన పనులు ఇన్నేళ్లుగా మందకోడిగా కొనసాగుతూ వచ్చాయన్నారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబి తో తామే కూల్చి వేస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించడంతో ప్రస్తుతం ఆర్‌ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రైల్వే అధికారుల అశ్రద్ధ కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా ఇన్నేళ్లుగా ఆర్‌ఓబి నిర్మాణ పనులు ముందుకు కొనసాగలేదని తెలిపారు. ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ ఇక్కడి ప్రజల కు ఎంతో ఉపయోగకరమని, ప్రయాణ కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో రైల్వే గేటు వద్ద వేచి ఉండే సమయం తగ్గి , ప్రమాదాలు నివారించే పరిస్థితి ఉండడంతోపాటు ఈ ప్రాంతం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లతోపాటు, స్థానికులకు , ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా, సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు రైల్వే ఆర్‌ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఆర్‌ఓబి నిర్మాణ పనుల పట్ల అశ్రద్ధ వహించకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధి కాంట్రాక్టర్, రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి

**- తోక పేర్లతో నడిపిస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ**



**కరీంనగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జిల్లా సూపర్డెంట్ నరసింహ స్వామి గారికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలను మూసివేయాలని మరియు తోక పేర్లతో నడిపిస్తున్న పాఠశాలల పైనచర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా కిడ్స్ కేర్ మరియు ప్రీ ప్రైమరీ పేర్లతో ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాదిగా ఫీజులు వసూలు చేయడమే లక్ష్యంగా ప్రవేట్ పాఠశాలలు చర్యలకు పాల్పడుతున్నాయని వారు అన్నారు. ప్రవేట్ పాఠశాల యజమాన్యాలకు కనీస భయం లేకుండా విద్యా వ్యాపారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. సీబీఎస్ఈ, కర్న్యులం, ఒలంపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్ రకరకాల పేర్లతో పాఠశాలలకు తోకలు కలుపుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని వాటిపైన జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టగొడుగుల్లా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వందలాదిగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని మరియు ఇష్టారాజ్యంగా ప్రమోషన్స్ చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులకు సర్టిఫికెట్లు వేరే పాఠశాల నుండి ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కనీస నిబంధనలు పాటించకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు, పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాకుండా క్లాసులు ప్రారంభిస్తున్నారు ,ప్రమాదశాత్తు విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరు తల్లిదండ్రులకు విద్యార్థులకు సమాధానం చెప్తారు?జిల్లా విద్యాధికారులు కూడా పర్మిషన్ ఇచ్చే ముందు పూర్తిస్థాయిలో పాఠశాలకు పనులు అయ్యాయా లేదా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాల నిర్మాణం జరిగిందా అనేదాన్ని చూసి గుర్తింపు ఇవ్వలని వారు కోరారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ ఫీజులు నియంత్రాన్ని అరికట్టాలని, పుస్తకాలు పేరిట వ్యాపారాన్ని జిల్లా విద్యాధికారులు వ్యాపారం చేసే వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్, నాయకులు రాపర్తి వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,.

# రామేశ్వరంలో అన్న ప్రసాద వితరణ




**ఫరూఖ్ నగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల్ రామేశ్వరంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా జడ్చర్ల వాసి గుబ్బ సాయన్న (కమిషన్ ఏజెంట్ ) మరియు వారి కుమారుడు డాక్టర్ సందీప్(న్యూరాలజిస్ట్) దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం ప్రతి నెల పౌర్ణమి రోజు 8 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నీల రవీందర్, ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, గా జవాడ యశ్వంత్ రాజ్, మల్లిపెద్ది శ్రీనివాస్, హన్మరి మురళి,పోలా బాలరాజు, వీరేష్, అశోక్, సాయి, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి అడ్లూరి లక్ష్మణ్

ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మంత్రి వచ్చేసరికి శుభాభినందనలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మంత్రికి శాలువా కప్పి సన్మానం చేశారు. స్థానిక నేతలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొండగట్టులో వైభవంగా 29వ గిరి ప్రదక్షణ

-పౌర్ణమి సందర్భంగా భక్తుల ఉత్సాహం




**జగిత్యాల, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పౌర్ణమి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన 29వ గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా సాగింది. వాసవి కపుల్స్ క్లబ్, రామసేతు సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సురేష్ ఆత్మారాం గురూజీ నేతృత్వం వహించారు. భక్తులు "జై శ్రీరామ్", "శ్రీరాం" నినాదాలతో కొండచుట్టూ ప్రదక్షిణ చేశారు. సుమారు 3,000 మందికి పైగా భక్తులు పాల్గొని భక్తిభావంతో గిరి ప్రదక్షణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, రామసేతు అధ్యక్షుడు పైడ శ్రీనివాస్, శ్రీనివాసుల సంఘం అధ్యక్షుడు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల శ్రద్ధాభక్తులు, సేవా కార్యక్రమాలతో కొండగట్టు పర్వత పరిసరం కోలాహలంగా మారింది.

## చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు


**రాజంపేట, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు హిందూపురం ఎమ్మెల్యే మరియు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లతో కలిసి టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నట సింహం బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థితికి ఎదిగి భారతదేశ గర్వించదగ్గర నటుడిగా నాయకునిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# ప్రతి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం

– మంత్రి అడ్లూరి

-గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ



**గొల్లపల్లి, జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ప్రతి పేదింటి వారు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో కలిసి లబ్ధిదారులకు ఇంటి ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ – "ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలు చేస్తోంది. రాష్ట్రంలో తొలిసారిగా ఈ స్థాయిలో పేదల ఇళ్ల కలను నిజం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇంటి నిర్మాణాలు ప్రారంభించాం. ఒక్కో ఇంటిని 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాల్సి ఉంటుంది. దానికి అనుగుణంగా అవసరమైన నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతోంది" అని పేర్కొన్నారు. పైలెట్ గ్రామాల్లో కొంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, వారు త్వరితంగా నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ఇంకా అర్హత ఉండి ఇల్లు పొందని వారు ఉంటే, నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో 52 గొర్రెల మృతి

చామనపెల్లిలో ఘటనపై మంత్రి పరామర్శ



**ధర్మారం, జూన్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలం చామనపెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న దుర్ఘటనలో విద్యుత్ ఘాతంతో 52 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించారు. గొర్రెల కాపరి కుటుంబాలను మంత్రి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు పూర్తి నివేదికను అందించాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించినట్లు సమాచారం.

# విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

-విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్



**కరీంనగర్, జూన్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) బి. రాజు కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు **వెంకటేష్ మచ్చ రమేష్ లు మాట్లాడుతూ..**

తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద,మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20 శాతం పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేషబోయిన రాము యాదవ్, నగర నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా కలెక్టర్



**జగిత్యాల, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో నూతనంగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం జగిత్యాల జిల్లాకు తొలి సారి వచ్చారు. ఈ సందర్భంగా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై మంత్రి, కలెక్టర్ మధ్య సభ్యచర్చలు జరిగాయి.జిల్లా అభివృద్ధి,ప్రజా సంక్షేమం,ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయాలని నిర్ణయించారు.

జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా పనిచేయాలని మంత్రి సూచించారు.

# తెలంగాణ కల్పతరువు కాళేశ్వరం

-కాళేశ్వరం కమిషన్ పేరుతో ఆరోగ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్

-కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలి

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్




**కడ్తాల్, జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆరు గ్యారంటీల అమలుపై రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ చేస్తున్న అబద్ధపు ప్రచారం కాళేశ్వరం కమిషన్ అని కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయకుంగా ప్రజల దృష్టి మళ్లించడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులతో కొత్త నాటకానికి తెరలేపిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ ప్రభత్వానికి లేదని, లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించడానికి మరియు తరతరాలకు భవిష్యత్తులో ఉపయోగ పడేవిధంగా నిర్మాణం జరిగిందని అన్నారు. కాళేశ్వరం గురించి పూర్తి వివరాలు తెలుకుకోవడానికి మీ జీవివకాలం పడుతుందని విమర్శించారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజిలు,11 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్ లు, 203 కిమి సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ, 580 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల నీటి వినియోగం, ఇది కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. ఒక బ్యారేజ్ మేడిగడ్డ దాంట్లో 85 పియర్స్ లో రెండు మాత్రమే కుంగినవని, దీనికి మొత్తం కాళేశ్వరం కూలిందని విషప్రచారం చేయడం,నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని దుయ్యబట్టారు. ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఇచ్చిన హామీలపై దృష్టి పెడితే మంచిదని, నోటీసులు, కమీషన్లపైన పెట్టిన దృష్టి ప్రజా సంక్షేమంపై పెట్టాలని సూచించారు. హామిలు ఇచ్చి ప్రజల దృష్టి మళ్లించడానికి ముఖ్యమంత్రి పడుతున్న కష్టాలు వర్ణనాతీతం అని ఎద్దేవా చేశారు. హామీల అమలుపై దృష్టి సారించి,అమలయ్యే విధంగా పని చేస్తే ప్రజలు తరిమింట్టకుండా, కొంత మేరకైనా ఉపసమశం ఉంటుందని అన్నారు. మీ పాపము పండే రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు మిమ్మల్ని గమనిస్తూనే ఉన్నారని అతి తొందరలో మీకు బుద్ధి చెప్తారని అన్నారు.కేసీఆర్ తెలంగాణ గుండె చప్పుడని, ఎవ్వరు ఎన్ని కుట్రలు , కుతంత్రాలు చేసిన,ఎన్ని కమిషన్లు వేసినా ఆయన చరిష్మాను చేరపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మండల మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, చెల్లంపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, దాసు, శ్రీకాంత్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నేస్తంలా వాసవి ట్రస్ట్

### సంకష్టహర చతుర్థి నాడు ప్రారంభం కానున్న బృహత్తర సేవా కార్యక్రమం



**కరీంనగర్, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నిరుపేదలకు సహాయపడే ఉదాత్త సంకల్పంతో వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో కొత్త సేవా ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ట్రస్ట్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను మంగళవారం హరిహర జ్యువెలర్స్ షాప్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాసవి ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తోందని, ప్రతి సంకష్టహర చతుర్థి రోజున వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. తాజాగా ప్రారంభించబోయే కార్యక్రమంలో విద్య, వైద్యం, వివాహం వంటి అవసరాల కోసం ఆదుకోవాల్సిన అవసరం ఉన్న నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలబడతామని ప్రకటించారు. ప్రతి నెలా నలుగురు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కోరికి ?25,000 చొప్పున మొత్తం ?1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు వెల్లడించారు. దీనికోసం సుమారు 200 మందితో కూడిన గుంపు ఏర్పాటు చేసి, ప్రతినెలా ఒక్కోరు ?500 చొప్పున చెల్లించేలా తీర్మానించారని తెలిపారు. ఏడాది మొత్తం ?6,000 చెల్లించడం ద్వారా పేదలకు ఈ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. అంతేకాక, మరెవైనా దాతలు ముందుకు వస్తే మరింత మంది లబ్ధిదారులను చేరవేయవచ్చని సూచించారు. సహాయం కావలసిన వారు తమ వివరాలను సంబంధిత సమితి సభ్యులకు సంప్రదించి నమోదు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అత్యవసరంగా సహాయం అవసరమైన వారికి మద్దతు అందిస్తామని తెలిపారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:**

- కాచం రాజేశ్వర్ - 92469 32525
- బొల్లం శ్రీనివాస్ - 92469 30309
- పల్లెర్ల వేణుమాధవ్ -90309 68300
- రాచమల్ల భద్రయ్య -98492 45317
- చిట్టుమల్ల వేణుగోపాల్ - 95739 01632

ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్‌తో పాటు, ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్లు పల్లెర్ల వేణుమాధవ్, చిట్టుమల్ల వేణుగోపాల్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి తిరుపతి, తాటిపల్లి సుభాష్, మోటూరు అంజన్న, రాచమల్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగతం

### –జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సన్మాన కార్యక్రమం





**జగిత్యాల, జూన్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమం జాతీయ నేతల గౌరవంతో కూడి కొనసాగింది. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణం నుంచి టౌన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింహరావు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. టౌన్ హాల్లో నిర్వహించిన సన్మాన సభలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించింది. నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి అభినందనలు తెలిపారు.

# యాంటీ లార్వెల్ మెజర్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి




**నల్లచెరువు జూన్ 11, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** చెరువు వానపల్లి గ్రామంలో తన సిబ్బందితో కలిసి గ్రామస్తులకు ఫ్రైడే డ్రై డే గురించి ఈ సీజన్లో వచ్చే జ్వరాల గురించి వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే దానిని గురించి సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి తన సిబ్బందితో ప్రతి ఇంటిని ఫీవర్ సర్వేలో భాగంగా సందర్శించి వారి ఇంటిలో ఉన్న నీరు నిల్వ ఉన్న నీటిని పాత్రలను డ్రమ్ములను బాత్రూములలోని తొట్టెలలో ఉండే నీటి నిల్వలను అందులో లార్వా ఏమైనా ఉన్నదా అనే దానిని పరిశీలించారు దోమల లార్వా కనిపించిన నీటిని వారబోయించారు .నీటి కాలువలలో నీరు నిల్వ లపై అప్లేట్ స్ప్రే చేయించారు. ఆ తర్వాత చెరువు వడ్లపల్లి లో మధ్యలోనే మర్రిచెట్టు రచ్చబండపై సీజనల్ వ్యాధులు వచ్చే జ్వరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో వారానికి మించి నీరు నిల్వ ఉంచుకోకూడదు అని వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని నీరు ఉన్న పాత్రలపై మూతలు వేసుకోవాలని ప్రతి ఇంటిలో ముఖ్యంగా మలేరియా డెంగ్యూ జ్వరాలు పది సంవత్సరముల లోపల పిల్లలకు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్న కారణంగా దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఏదైనా గ్రామంలో జ్వరాలు వచ్చినచో నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేసి ట్రీట్మెంట్ కి పీహెచ్సీకి రావాలని తెలియజేశారు. పై సీజనల్ వ్యాధుల అవగాహన కార్యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి సూపర్వైజర్ రెడ్డమ్మ, ఏ ఎన్ ఎం రోజామణి, ఎం ఎల్ హెచ్ పి తస్లీం భాను, ఆశా కార్యకర్తలు రమణమ్మ ,నిర్మల తులసిమ్మ ,రమాదేవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయం.

### మండల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్



**తనకల్లు జూన్ 11, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తనకల్లు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఖరీఫ్ -2025 సీజన్‌కు సంబంధించి బుధవారం ఉదయం మండల కేంద్రంలోని సచివాలయం 2 రైతుసేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన బస్తాల పంపిణీ చేపట్టారు. ఒక్కో 30 కేజీల విత్తన బస్తా ధర రూ.2790/- కాగా, ప్రభుత్వం 40%రాయితీగా ఇవ్వడంతో రైతులు కేవలం రూ.1674/- మాత్రమే చెల్లించి పొందే వీలుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బూత్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, వార్డ్ మెంబర్ దామోదర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆమనగల్లులో కుట్టు మిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- -167 మందికి కుట్టు మిషన్లు
- - 45 మందికి కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులు
- -నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక కథనంతో చెక్కుల పంపిణీ కార్యక్రమం








చెక్కులు మంజూరైనా ఇస్తలేరు..

**ఆమనగల్లు,జూన్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10:30 గంటలకు ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి ఫంక్షన్ హాల్ వద్ద పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆమనగల్, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన 167 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం, ఉపాధి అవకాశాల సృష్టికి దోహదపడనుంది. అంతేకాక, తలకొండపల్లి మండలంలో నిర్మించిన శంకర్‌కొండ తాండ బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. అనంతరం అదే వేదికపై తలకొండపల్లి, కడ్తాల, ఆమనగల్ మండలాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. రెవెన్యూ సదస్సుల తరువాత అంటే 20వ తేదీ అనంతరం చెక్కుల పంపిణీ ఉంటుంది అని ఆమనగల్ ఎంఆర్వో పేర్కొన్న విషయం విదితమే కాగా నీలగిరి ఎక్స్ ప్రెస్ లో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి స్పందించిన ఎమ్మెల్యే కార్యాలయం నేడు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.


# ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాయచూర్ జిల్లాలో మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు...



–ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ మున్నూరుకాపు సంఘము రాష్ట్ర అధ్యక్షులు డా కొండ దేవయ్య పటేల్...



**రాయచూర్ (కర్ణాటక), జూన్ 11, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.రాయచూర్ మాజీ ఎమ్మెల్యే మున్నూరుకాపు రాష్ట్ర నాయకులు అవుజ పాపిరెడ్డి పిలుపు మేరకు ముఖ్య అతిధులుగా తెలంగాణ మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు డా కొండ దేవయ్య పటేల్, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని(అమెరికా),జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, దాదె వెంకట్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో ఎడ్లపంధాలు,పోటీలు, భరతనాట్యం,ఆటల పోటీలు,వ్యాసరచనపోటీలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి మాట్లాడుతూ రాయచుర్ జిల్లా లో ఎరువాక పౌర్ణమి సందర్భంగా గత డెబ్బై సంవత్సరాల నుండి ఉత్సవాలు ఒక గ్రామం తో మొదలుకొని చుట్టు ప్రక్కల జిల్లా వరకు ప్రజలు ఐదు రోజులు నిర్వహిస్తామని తెలిపారు. డా కొండ దేవయ్య మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే పాపి రెడ్డి కి మరియు రాయచుర్ జిల్లా మున్నూరుకాపు కుల బాంధ్యులకు అభినందనలు తెలిపారు.ముఖ్యంగా మున్నూరుకాపు కులవృత్తి వ్యవసాయం అదారితం ఎడ్ల పంధాలు నిర్వహించడం రైతులకు కొత్త ఉత్సాహం ఇస్తుందని అన్నారు. గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ రజినీకాంత్ సంఘాని(అమెరికా) మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలను చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తువచ్చాయాని అన్నారు. అమెరికా లో ఆగస్టు లో జరిగే మున్నూరుకాపు మహాసభ కార్యక్రమనికి రాయచుర్ మాజీ ఎమ్మెల్యే పాపి రెడ్డి కి మరియు జిల్లా లోని అన్ని రంగాల్లో ఉన్న వారికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో నారాయణ్ పేట్ జిల్లా అధ్యక్షులు బండి శివరాం రెడ్డి, పాటల అమర్నాధ్ పటేల్, పెన్ టీమ్ సభ్యులు పిఎల్ఎన్ పటేల్, బిల్వకంటి శ్రీనివాస్, తింపూర్ సాయినాథ్ రెడ్డి, సత్య రఘుపాల్, ఐజా అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మాల్దీవ్స్‌లో కీర్తి సురేష్ రొమాంటిక్ వెకేషన్.. ఫొటోలు

ప్రముఖ నటి కీర్తి సురేష్ గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన చిన్ననాటి స్నేహితుడు అంటోని తట్టిల్‌ని ఈ అమ్మడు 2024లో పెళ్లి చేసుకుని తన సింగిల్ లైఫ్‌కి స్వస్తి పలికింది. అయితే ఇటీవల బాలీవుడ్ సినిమా బేబి జాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన కీర్తి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారింది. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్‌తో పాటు రివాల్వర్ రీటా అనే సినిమాలో నటిస్తుంది. అయితే ప్రస్తుతం సినిమాలకు విరామం తీసుకున్న కీర్తి తాజాగా మాల్దీవ్స్ వెకేషన్‌కి చెక్కేసింది. తన భర్తతో కలిసి మాల్దీవ్స్‌లో ఎంజాయ్ చేస్తున్న రొమాంటిక్ ఫొటోలను తాజాగా సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.




## నితిన్ తమ్ముడు ట్రైలర్ విడుదల..

### ఎమోషన్‌కు యాక్షన్ తోడైతే.

టాలీవుడ్ హీరో నితిన్‌కి ఈ మధ్య సక్సెస్ అనేదే లేదు. చివరిగా రాబిన్ హుడ్ చిత్రంతో పలకరించగా, ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఇక ఇప్పుడు తన అభిమాన హీరో పవన్ కళ్యాణ్ నటించిన తమ్ముడు సినిమా టైటిల్‌తో ఓ మూవీ చేస్తున్నాడు. ఈ మూవీపై ప్రేక్షకులలో మంచి బజ్ ఉంది. దర్శకుడు శ్రీరామ్ వేణు ఈ మూవీని డైరెక్ట్ చేస్తుండడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.'తమ్ముడు' ట్రైలర్ ఆద్యంతం ఎమోషన్, యాక్షన్ అంశాలతో అంచనాలు పెంచేలా ఉంది.ట్రైలర్‌లో 'మీ అక్కను చూశావా?. తను చనిపోవడానికి రెడీగా ఉంది కానీ, క్యారక్టర్ ను మాత్రం లూజ్ అవ్వలేదు' అనే డైలాగ్ తో ఈ ట్రైలర్ ప్రారంభం అయింది. "చేసిన తప్పు వల్ల ఆవిడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టే ఛాన్స్ వచ్చింది అంటూ నితిన్ చెప్పిన డైలాగ్‌ని బట్టి చూస్తుంటే, తన అక్క మాటని నిలబెట్టే తమ్ముడి కథ ఇదని తెలుస్తోంది. నితిన్ అక్క పాత్రలో లయ కనిపించారు. ఇక ఈ సినిమాలో నితిన్ మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, సౌరబ్ సచ్‌దేవ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా దిల్ రాజు, శిరీష్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాను జూలై 4న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేశారు. అప్పుడెప్పుడో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రమోషన్స్ జరుపుకుంటుంది. ఇందులో భాగంగా తాజాగా ట్రైలర్ ను చిత్ర బృందం విడుదల చేసింది.




## ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' తెలుగు ట్రైలర్ రిలీజ్


బాలీవుడ్ నటుడు ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' . 'సబ్ కా అప్న అప్న నార్మల్' అనేది ఉపశీర్షిక. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటిస్తున్నారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్ మరియు అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను తాజాగా తెలుగులో కూడా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు.తన దురుసు ప్రవర్తనతో సస్పెండ్ అయిన ఒక బాస్కెట్‌బాల్ కోచ్(ఆమిర్‌ఖాన్) మళ్లీ తన విధుల్లో చేరాలంటే మనసిక వికలాంగులకి బాస్కెట్‌బాల్ ఆట నేర్పి ప్లేయర్స్‌గా తీర్చిదిద్దాలని కోర్టు షరతు పెడుతుంది. ఈ క్రమంలోనే ఆ కోచ్‌కి ఎదురైన సవాళ్లేంటి అనేది ఈ సినిమా.

## కాస్త ఓపిక పట్టాలి.. పూజాహెగ్డే

సినీరంగంలో హీరోలతో పోల్చుకుంటే నాయికల కెరీర్ స్పాన్ తక్కువగా ఉంటుంది. ఒకవేళ వరుసగా ఫ్లాపులు పలకరిస్తే సదరు కథానాయికల కెరీర్ ప్రశ్నార్థకంగా మారుతుంది. కానీ ఈ ట్రెండ్‌కు భిన్నంగా ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటున్నది మంగళూరు సోయగం పూజాహెగ్డే. గత మూడేళ్లుగా ఈ భామకు ఒక్క హిట్ కూడా దక్కలేదు. ఇటీవల వచ్చిన 'రెట్రో' సైతం డిజాస్టర్‌గా నిలిచింది.వరుస ఫ్లాఫ్‌లు వచ్చినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసాన్ని కనబరుస్తున్నది పూజాహెగ్డే. కెరీర్‌లో ఇదొక బ్యాడ్‌ఫేజ్ అని, కాస్త ఓపిక పడితే అన్నీ సర్దుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నది. అందుక్కారణం లేకపోలేదు. ప్రస్తుతం ఈ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. రజనీకాంత్ 'కూలీ'లో అతిథి పాత్రలో కనిపించనుంది. ఇక దళపతి విజయ్‌తో కలిసి నటిస్తున్న 'జన నాయగన్'పై తమిళనాట భారీ అంచనాలున్నాయి. రాజకీయ రంగప్రవేశం దృష్ట్యా విజయ్ నటిస్తున్న చివరి చిత్రమిదే కావడంతో బ్లాక్‌బస్టర్ గ్యారంటీ అంటున్నారు. దీనితో పాటు తమిళంలో పూజాహెగ్డే 'కాంచన-4'లో నాయికగా నటిస్తున్నది. ఆ ప్రాజెక్ట్‌పై అంచనాలున్నాయి. ఈ సినిమాలతో తన కెరీర్ గాడిలో పడుతుందని, ఓ ఏడాది ఓపిక పడితే చాలు ఇక విజయాలే అంటున్నది పూజాహెగ్డే.



## షూటింగ్‌ని ప్రారంభించిన 'సూర్య 46'




తమిళ నటుడు సూర్య తన కొత్త సినిమా షూటింగ్‌ను ప్రారంభించాడు. రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకులను అలరించిన సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఇటీవలే పళని మురుగన్‌ని దర్శించుకున్న ఈ చిత్రబృందం తాజాగా ఈ చిత్ర షూటింగ్‌ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.